# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 311 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 23 -12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.




## ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

- ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్


డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) కువైట్ సిటీ:
ప్రధాని మోడీ కి కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్–అహ్మద్ అల్–జాబెర్ అల్–సబా ఈ అవార్డును మోడీకి అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోడీకి లభించిన 20వ అంతర్జాతీయ -మిగతా 2 లో



## శాంతికి, ప్రేమకు ప్రతిరూపం ప్రఖ్యాత మెదక్ చర్చి

- రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ
-మెదక్ చర్చి వజ్రోత్సవ వేడుకలు

-మెదక్
శాంతికి ప్రేమకు మారుపేరుగా మెదక్ చర్చి నిలిచిపోయిందని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చి నిర్వాహకులు, పాస్టర్లు ఆదివారం ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల్లో ఆయన -మిగతా 2 లో



## మహిళలు, వృద్ధుల స్కీంలపై కేజ్రీవాల్ కీలక ప్రకటన

హైదరాబాద్ :
18 ఏళ్లకు పైబడిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందించే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' స్కీంపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. ఈ స్కీంకు సంబంధించిన దరఖాస్తులను సోమవారం నుంచి ఇంటింటికి వెళ్లి ఆప్ వలంటీర్లు స్వీకరిస్తారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము మళ్లీ గెలిస్తే ఈ మొత్తాన్ని -మిగతా 2 లో

# రాష్ట్ర అప్పులు తీరేదెట్టా..





- పెద్ద బకాయిలు సరే..
- చిన్న వాటి సంగతేంది?
- జీపీఎఫ్, గ్రాట్యుటీల చెల్లింపులకు సైతం కటకట
- పెండింగ్ బిల్లులపై నిర్దిష్ట కార్యాచరణ లేని వైనం
- ఎఫ్ఆర్‌బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పు తెచ్చిన సర్కార్
- గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, అవిగాక మరో రూ.15 వేల కోట్ల రుణాలు

డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో అప్పులను ఎలా తీరుస్తారు? బకాయిలను ఎలా సర్దుబాటు చేస్తారనేది తేలకుండా ఉంది. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నాలుగు లక్షల బిల్లులు, రూ.40 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. వీటిలో బడా బడా కాంట్రాక్టర్లకు ఇచ్చే వేల కోట్లతోపాటు ఉద్యోగ విమరణ చేసిన వారు, పెన్షనర్లకు జీపీఎఫ్, గ్రాట్యుటీ రూపంలో -మిగతా 2 లో



## ఈసీ సమగ్రతకు ప్రణాళికాబద్ధమైన హాని

- ఇది కేంద్రం కుట్రలో భాగం
- ఎన్నికల నిబంధనల్లో మార్పులపై
- కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ఆగ్రహం

న్యూఢిల్లీ:
కొన్ని ఎలక్ట్రానిక్ పత్రాలను బహిరంగంగా తనిఖీ చేయకుండా నిరోధించ టానికి ఎన్నికల నియమావళిని సవరించటంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం -మిగతా 2 లో



## హైదరాబాద్ లో 40శాతం పెరిగిన నేరాలు

- గతేడాది 25488 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 35944 నమోదు
- అన్ని మతాల పండుగలు ప్రశాంతం
- పార్లమెంట్ ఎన్నికలూ ప్రశాంతం : హైదరాబాద్ వార్షిక నేర నివేదికపై సీపీ సీవీ ఆనంద్

డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్
హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్‌లో గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 40శాతం నేరాలు పెరిగాయని, అందులో సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ల చోరీలు అధిక సంఖ్యలో ఉన్నాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ -మిగతా 2 లో

# అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత



–పూలకుండీలను ధ్వంసం చేసిన ఓయూ జేఏసీ విద్యార్థులు
– ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
–ప్లకార్డులతో నిరసన..వారిని అడ్డుకుని చితకబాదిన బౌన్సర్లు
– రంగంలోకి పోలీసులు..అదుపులో ఆందోళనకారులు

డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్
సినీ హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై కొందరు విద్యార్థి జేఏసీ నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ సర్కార్‌పై అల్లుఅర్జున్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ..ప్లకార్డులతో నిరసన చేస్తుండగా..బౌన్సర్లు వారిని చితక బాదారు. దీంతో -మిగతా 2 లో

# సీఎం రేవంత్‌కు గుణపాఠం తప్పదు



- 'రైతు భరోసా' మోసాన్ని ఎదిరించండి
- ఉద్యమిస్తే మద్దతిస్తాం...
- బడే భాయ్ తో కలిసి చోటే భాయ్ మోసం
- ఆంక్షలతో సగం మందిని ఎత్తేసే కుట్ర
- రైతులకు కేటీఆర్ బహిరంగ లేఖ

డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) హైదరాబాద్
రైతు భరోసాను ఎగవేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదిరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా అసలు విషయాన్ని తేల్చకుండా సంబంధంలేని అంశాలను ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను పక్కదారి పట్టించారని ఆరోపించారు. ఆంక్షలు, అనుమానాలు, సందేహాలు -మిగతా 2 లో

# రాష్ట్ర అప్పులు తీరేదెట్టా

(మొదటి తరువాయి)

చెల్లించాల్సిన రూ.20 లక్షలు, రూ.30 లక్షల్లాంటి బాకీలు కూడా ఉన్నాయి. వీటిని చెల్లించేందుకు కూడా 'కటకట' ఏర్పడటం గమ నార్హం. సచివాల యానికి మంచి నీటి పీపాలను సరఫరా చేసే ఓ చిన్న సైజు కాంట్రాక్టరుకు రూ.4 లక్షల బిల్లు ఐదు నెలల నుంచి పెండింగ్‌లో ఉందని తెలిసింది. తమ పిల్లల పెండ్లిళ్లు, వారి ఉన్నత చదువుల కోసం జీపీఎఫ్, గ్రాడ్యుటీ ఉపయోగపడుతుందని భావించిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు%ౌ% చెక్కులు, టోకెన్లు విడుదలైనా డబ్బులు తమ ఖాతాల్లో పడటం లేదని వాపోతున్నారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఇలాంటి చిన్న బిల్లులనైనా చెల్లించటం ద్వారా ఆయా బాధితులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మరోవైపు వివిధ ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలకు రేషన్ బియ్యం సరఫరా, వివిధ భవనాలకు అద్దెల చెల్లింపులు కూడా సమస్యాత్మకంగానే ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఒక్కో కాంట్రాక్టరుకి రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఇవన్నీ ప్రస్తుతం పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

**ఏడాది కాలంలో అప్పుల పరిస్థితి ఇదీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఏడాది కాలంలో ఎఫ్ఆర్‌బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పులను తీసుకున్నారు. ఇవిగాక గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, గ్యారెంటీలు లేకుండా ఇంకో రూ.15 వేల కోట్ల మేర రుణాలను ప్రభుత్వం తీసుకుంది. మరోవైపు బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో చేసిన అప్పు రూ.6,71,157 కోట్లని రేవంత్ సర్కార్ తన శ్వేతపత్రంలో ప్రకటించింది. ఆ కాలంలో ఉన్న బకాయిలు రూ.40,154 కోట్లు. ఇవి రెండూ కలిపితే మొత్తం అప్పు రూ.7,11,311 కోట్లుగా తేలింది. వీటికితోడు పదేండ్ల కాలంలో కార్పొరేషన్ రుణాలు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. పౌరసరఫరాల కార్పొ రేషన్‌కు రూ.50 వేల కోట్లు, విద్యుత్ సంస్థల పేరిట మరో రూ.70 వేల కోట్ల రుణాలున్నాయి. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు, వడ్డీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీనెలా కిస్తీలు కడుతుండటం మంచిపరిణామమే. ఇదే సయమంలో పౌర సరఫరాల కార్పొరేషన్, విద్యుత్ సంస్థలకు ఉన్న రుణాలను దశలవారీగానైనా చెల్లించాలనీ, లేదంటే మున్ముందు ఆయా సంస్థలకు ఇబ్బందులు తప్పబోవని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బకాయిలు, చెల్లింపులు, అప్పులపై ప్రజలకు భరోసా కల్పించాలంటే ప్రభుత్వం తక్షణమే నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలి. మరో రెండున్నర నెలల్లో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించాల్సిన తరుణంలో ఇందుకనుగుణంగా సర్కారు అడుగులేయాల్సి ఉంది. కొత్త సంవత్సరంలో జనవరి నుంచే వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు, సంబంధిత సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంలో ఏ రకంగా ముందుకెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్ లో 40శాతం పెరిగిన నేరాలు

(మొదటి తరువాయి)

తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ వార్షిక నేర నివేదికపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశంలో మాట్లాడారు. గతేడాది 25,488 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, ఈ ఏడాది 35,944 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. చెదురుమదురు సంఘటనలు మినహా 2024 వ సంవత్సరం చాలా ప్రశాంతంగా గడిచిందన్నారు. హోంగార్డు నుంచి సీపీ వరకు అందరూ కష్టపడటంతో నగరంలో అన్ని పండుగలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతోపాటు పార్లమెంట్ ఎన్నికలూ ప్రశాంత వాతావరణంలో ముగిసాయని తెలిపారు. నగరం ప్రశాంతంగా ఉందని, క్రైమ్ జరిగిన సమయంలో పోలీసులు ఏడు నిమిషాలకన్నా తక్కువ సమయానికే చేరుకుంటున్నారని అన్నారు.

కమిషనరేట్ పరిధిలో 129 పెట్రోలింగ్ కార్లు ఉండగా, 210 బ్లూల్డ్ వాహనాలతోపాటు ఇంటర్ సెప్టర్ వాహనాలు విజిబుల్ పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేశామన్నారు. ఈ ఏడాది సౌండ్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని, డీజేలను నిషేధించామని, దాంతో ప్రజలు హ్యాపీగా ఉన్నారని తెలిపారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి సంఘటన తర్వాత నిరాశ్రయులను షెల్టర్ హౌమ్‌లకు తరలించామన్నారు. రోడ్లు, ఫుట్‌పాత్‌పై ఉన్న వాళ్లపై అన్ని స్టేషన్ పరిధిలో చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆపరేషన్ రోప్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ట్రై కమిషనరేట్ పరిధిలో 85 లక్షలకు వాహనాల సంఖ్య పెరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్స్ ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రజా ప్రతినిధులను ఈ కమిటీల్లో భాగస్వామ్యం చేసి ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తామన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కట్టడి చేయడంలో టాస్క్‌ఫోర్స్ ముందుందని, రౌడీలపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోందన్నారు. నేరాలు గుర్తించడంలో సీసీటీవీల పాత్ర ముఖ్యమైందని, వచ్చే సంవత్సరం పాడైన సీసీటీవీల స్థానంలో కొత్తవి పెడతామన్నారు.

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ మేనేజ్‌మెంట్ కోసం డ్రోన్స్ వినియోగిస్తామని తెలిపారు. రియల్ ఎస్టేట్ మోసాల్లో డిపాజిట్ పేర్లతో జరిగే మోసాల్లో ప్రాపర్టీ అటాచ్‌మెంట్ చాలా త్వరగా చేస్తున్నామన్నారు. ధన్వంతరి కేసులో 88 ప్రాపర్టీలను అటాచ్ చేశామన్నారు. ఈ ఏడాది ఏసీబీ కేసులో 35 మంది పోలీసులు వివిధ విభాగాల్లో సస్పెండ్ అయ్యారన్నారు. గతేడాది 327 రోడ్డు ప్రమాదాలు జరగ్గా ఈ ఏడాది 215కి తగ్గాయన్నారు.

**రెడ్ కార్నర్ నోటీసులో చాలా ప్రాసెస్ ఉంటుంది..**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతుందని, ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావుని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు.

రెడ్ కార్నర్ నోటీసులో చాలా ప్రాసెస్ ఉంటుందని, ఢిల్లీలో సీబీఐని కలిసి రెడ్ కార్నర్ నోటీసులు త్వరగా జరిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ప్రభాకర్ రావు రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి పెట్టుకొన్నాడని తెలిసింది.

**సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతాం**

సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతామని సీపీ తెలిపారు. తాజాగా 36 రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం రూ.297 కోట్ల సైబర్ మోసాలు జరిగాయని, 4047 కేసులు నమోదయ్యాయని తెలిపారు. డిజిటల్ అరెస్ట్‌లు, పెట్టుబడుల మోసాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రూ. 42 కోట్లు రికవరీ చేశామని, 500లకు పైగా సైబర్ నేరగాళ్ళను అరెస్ట్ చేశామని తెలిపారు. గుజరాత్, రాజస్థాన్, సౌత్ ఇండియాకి చెందిన సైబర్ నేరగాళ్ళు ఎక్కువగా ఉన్నారని, బ్యాంకింగ్ సిస్టమ్ ద్వారానే సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో బ్యాంకు అధికారుల పాత్ర కూడా ఉందన్నారు.

**మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత..**

నగరంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీపీ తెలిపారు. మహిళా భద్రత విభాగంలో మొత్తం 7 ఉమెన్ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. పోకిరీలు, ఆకతాయిలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఈ ఏడాది 1465 కేసులు నమోదు చేయగా, 2208 మందిని షీటీమ్స్ పట్టుకున్నాయని వివరించారు. ఈ కేసుల్లో 33 మందికి శిక్ష పడిందన్నారు.

# పధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

(మొదటి తరువాయి)

అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్ తదితరులు దీన్ని అందుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.కువైట్ పర్యటన ముగించుకుని ప్రధాని ఢిల్లీకి చేరుకున్నారు.

## శాంతికి, ప్రేమకు ప్రతిరూపం

# ప్రఖ్యాత మెదక్ చర్చి

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. మొదట రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవవర్మకు ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయకుమార్ రెడ్డి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని తన సందేశాన్ని అందించారు. మెదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో నిర్మించారన్నారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ తమ అపారమైన విశ్వాసంతో.. భవిష్యత్తు తరాల కోసం శక్తి సౌధంగా నిలిచే చర్చిని నిర్మించడం మెదక్ జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఆసియా ఖండంలోని అతిపెద్ద చర్చిల్లో ఒకటిగా నిలుస్తోందన్నారు. 5,000 మందికి పైగా కూర్చునే సామర్థ్యం గల చర్చి, దాని అద్భుతమైన మినార్‌లు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, స్ఫూర్తిదాయకమైన రూపకల్పనతో, కేవలం శిల్పకళ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారని తెలిపారు. మెదక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదని, ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక అని అన్నారు. గత శతాబ్దంగా ఈ చర్చి అనేక మందికి విద్య, వైద్యం అందించిందని, లోకానికి ఆధ్యాత్మిక మార్గ నిర్దేశనం అందించిందని చెప్పారు. "నేను మిమ్మల్ని ప్రేమించినట్టే, మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి" అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి దానకిషోర్, అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇన్‌చార్జి శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, వృద్ధుల స్కీంలపై కేజ్రీవాల్ కీలక ప్రకటన

(మొదటి తరువాయి)

రూ.1,000 నుంచి రూ.2,100కు పెంచుతామని కేజ్రీవాల్ తెలిపారు. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవివరాలను ఆయన చెప్పారు. ఈ స్కీంకు అప్లై చేసేందుకుగానూ ఓటరు గుర్తింపు కార్డును చూపిస్తే సరిపోతుందన్నారు. 60 ఏళ్లకు పైబడిన వారికి ఉచిత చికిత్సను అందించేందుకు ఉద్దేశించిన సంజీవని యోజనకు కూడా సోమవారం నుంచే ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత

(మొదటి తరువాయి)



ఆగ్రహించిన విద్యార్థులు అక్కడే ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రాళ్లు రువ్వినట్టు సమాచారం. సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటన కేసులో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అల్లుఅర్జున్ ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్ తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగు తోందని, శాసనసభలో రేవంత్ చెప్పినవన్నీ అవాస్తవాలని సీఎం పేరు ప్రస్తావించకుండా చెప్పారు. తనపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోంద న్నారు. అల్లు అర్జున్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకో వాలంటూ కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అల్లు అర్జున్‌కు బీఆర్ఎస్, బీజేపీ నేతలు అండగా నిలవటంతో అగ్నికి మరిం త ఆజ్యం పోసినట్లైంది. దీంతో అల్లు అర్జున్ ఇంటి వద్ద విద్యార్థి నాయకులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఈసీ సమగ్రతకు ప్రణాళికాబద్ధమైన హాని



(మొదటి తరువాయి)

చేశారు. ఇది ఎన్నికల సంఘం(ఈసీ) సంస్థాగత సమగ్రతను నాశనం చేయటానికి మోడీ ప్రభుత్వ క్రమబద్ధమైన కుట్రలో భాగమని ఆరోపించారు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి అని కూడా ఖర్గే ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈసీని నిర్వీర్యం చేయటానికి మోడీ గతంలో ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని గుర్తు చేశారు. "ఇప్పుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా మార్పులు చేస్తున్నారు. ఓటర్ల పేర్ల తొలగింపు, ఈవీఎంలలో పారదర్శకత లేకపోవటం వంటి అక్రమాల గురించి మేం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఈసీ స్పందించలేదు. ఇప్పుడు కేంద్రం చేస్తున్న కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు పోలింగ్‌కు సంబంధించిన సీసీ ఫుటేజీని, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. వీటిని బట్టి చూస్తే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతున్నదని వెల్లడవుతున్నది" అని ఖర్గే అన్నారు. సీసీటీవీ కెమెరా, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీలతో పాటు అభ్యర్థుల వీడియో రికార్డింగ్‌ల వంటి కొన్ని ఎలక్ట్రానిక్ పత్రాల విషయంలో ప్రజా తనిఖీని నిరోధించేందుకు ప్రభుత్వం ఎన్నికల నియమావళిలో మార్పులు చేసింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిఫారసు ఆధారంగా, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శుక్రవారం ఎన్నికల నియమావళి, 1961లోని రూల్ 93(2)(ఏ)ను సవరించింది.

# సీఎం రేవంత్ గుణపాఠం తప్పదు

(మొదటి తరువాయి)



వేటికీ సమాధానం చెప్పకుండా దాట వేశారని విమర్శించారు. "ఎన్నికలకు ముందు అందరికీ అన్నీ.. ఎన్నికలయ్యాక కొందరికే కొన్ని" అంటూ ఉద్యోగులు, ఐటీ, పాన్‌కార్డు హోల్డర్లకు కటింగ్‌లు పెట్టి ఏదో రకంగా తప్పించుకోవాలన్న ఎజెండా తప్ప ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సన్నాలకు రూ.500 బోనస్ పేరిట మొత్తం సీజన్లో రూ.700 కోట్లు చెల్లించి, రూ.7,500 కోట్లకు ఎగనామం పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన రైతు భరోసాను డిసెంబర్ 9న చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఏడాది గడిచినా అడుగు ముందుకు వేయలేదనీ, ఇప్పుడేమో మళ్లీ సంక్రాంతి తర్వాత అంటూ దాటవేస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతు భరోసాపై నిలదీయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.73 వేల కోట్ల రైతుబంధు మొత్తంగా బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రూ.లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. "రైతుబంధు లబ్దిదారుల్లో 80 శాతం దళిత, గిరిజన, బహుజన రైతులే వున్నారు. పదెకరాల పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే. వాస్తవాలను కప్పిపుచ్చి రైతుబంధు మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు! పంట పెట్టుబడి రైతు హక్కు. రైతుకు ఏమిచ్చినా, ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా భరోసా లేదు. రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు, రైతు కూలీల బతుకు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీలు ఇవ్వాలి" అని కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.

## తెలుగు పంచాంగం 22/12/2024, శనివారం

సూర్యోదయం: 6:46 AM
సూర్యాస్తమయం: 5:44 PM
తిథి:అష్టమి: 2:32 PM (డిసెంబర్ 22) నుండి 5:08 PM (డిసెంబర్ 23)
నవమి: 5:08 PM (డిసెంబర్ 23) నుండి 7:52 PM (డిసెంబర్ 24)
నక్షత్రం: ఉత్తరఫల్గుని: 6:14 AM (డిసెంబర్ 22) నుండి 9:09 AM (డిసెంబర్ 23)
హస్త: 9:09 AM (డిసెంబర్ 23) నుండి 12:17 PM (డిసెంబర్ 24)
రాహు కాలం: 8:08 AM నుండి 9:31 AM
యమగండం: 10:53 AM నుండి 12:15 PM
అభిజిత్ ముహూర్తం: 11:53 AM నుండి 12:37 PM


# సామాజిక సేవలో : రాజేంద్రప్రసాద్











**పాలమూరు జిల్లా డిసెంబర్ 22( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

మహబూబ్ నగర్ జిల్లా లోని క్రిష్టియన్ కాలనీ (రాజేంద్రనగర్) వాసి ,ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన డా.నిచ్చనమెట్ల రాజేంద్ర ప్రసాద్ సమాజ సేవలో దూసుకుపోతూ అందరి మన్ననలను పొందుతున్నాడు. మాస్టర్ ఆఫ్ కామర్స్ తో పాటు మూడు డిగ్రీలను పూర్తి చేసిన రాజేంద్ర ప్రసాద్ చిన్ననాటి నుండే చిన్న చితక సేవ కార్యక్రమాలతో పాటు స్కౌట్, ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ లాంటి సమాజిక కార్యక్రమాల్లో
చురుకుగా పాల్గొనేవాడు. ఇతర ప్రాంతాల్లో అధిక జీతం తో కూడిన ఉన్నత స్థాయి ఉద్యోగం వచ్చిన ఉన్న ఊరు కన్నవారి కోసం వదులుకొని సమాజములో తనవంతుగా స్వంత డబ్బులతో సేవాకార్యక్రమాలు చేపట్టడం గమనార్హం. కరోనా కాలంలో పేద కుటుంబాలకు పదమూడు రకాల నిత్యావసర వస్తువులను అందించి అందరి మన్నలను పొందాడు. ప్రతిరోజు సాయంత్రం మా ఇంటి వంట పేరుతో తన అమ్మ వండిన ఆహారమును ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్, రైల్వేస్టేషన్ రహదారుల పక్కన ఆకలితో ఉన్నవారికి ఆహారము,నీటిని .. .. పిల్లలకు పండ్లు ,బిస్కెట్లు చల్లటి మజ్జిగను ఇప్పటికీ అందించడం కొసమెరుపు. చినదర్పల్లి గోశాలలోని గోవులకు ఆకుకూరలతో పాటు గోగ్రాసాన్ని అందించడమే కాకుండా గోవుల కోసం కట్టిన గోశాలకు రక్షణగా గోడను నిర్మించడం జరిగింది. వారి నాన్నగారి జ్ఞావకార్థం అంగన్వాడీ,పాఠశాలల్లోని చిన్నపిల్లలకు తెలుగు అక్షరమాల పటాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు పరీక్షపాడ్స్, పెన్నులు, నోటుపుస్తకాలను అందజేశారు.
రాజేంద్రప్రసాద్ సామాజిక సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంధ సంస్థలు గౌరవ డాక్టరేట్ తో పాటు, అవార్డులు అందజేయడం జరిగింది.

**గౌరవించినవారు :**

1.సామాజిక సేవలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్న రాజేంద్ర ప్రసాద్ ను పాలమూరులోని శ్రీనివాసకాలనీ ఆర్యవైశ్యసంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.



2.భారత్ వికాస్ పరిషత్ బి పాలమూరు శాఖ వారు.
3.మున్సిపల్ చైర్మన్ తో పాటు వార్డు కౌన్సిలర్.
4.క్రిష్టియన్ కాలనీ వారు .
5.కొడంగల్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు.
6.అవొపా రాష్ట్ర అధ్యక్షులు.
7.కలెక్టరుగారు
8.మరియు బంధుబిమిత్రులు.

**తల్లిదండ్రుల కోసం :**

ఎంతో కష్టపడి పెంచి పెద్ద చేసి, మంచి చదువులు చెప్పించిన అమ్మబినాన్న కోసం మంచి జీతంతో బయటి ప్రదేశంలో 2010లో ఉద్యోగం వస్తే వెళ్ళలేదు.
-2009 లో వారి నాన్న గారికి కాస్త ఆరోగ్య సమస్య వచ్చింది.
ప్రతి సంవత్సరము అమ్మానాన్నతో 3 నెలలకు ఒకసారి పుణ్యక్షేత్రాల దర్శనం చేసేవారు.
-5 వ తరగతి వరకు ప్రయివేట్ పాఠశాలలో చదివి, తదుపరి విద్యను ప్రభుత్వ పాఠశాల,
ప్రభుత్వ కళాశాలలో చదవడం జరిగింది.
-బి నాన్నగారు 2023 అక్టోబర్లో స్వర్గస్తులయ్యారు.
సోషల్ మీడియా APP:
%మోటివేషనల్ కొటేషన్స్ తో MOJ APP, SHARECHAT , చింగారి APP లలో ఎప్పటికప్పుడు మంచి కంటెంట్స్ పెడుతూ సోషల్ మీడియా లో తనకంటూ ఒక మంచి స్థానమును సంపాదించుకున్నాడు.

**వచ్చిన అవార్డ్స్ :**

అవార్డు తీసుకున్న తప్పనిసరిగా తల్లిగారి చేతులమీదుగానే తీసుకుంటారు.
1. జనవరి 2024 లో గౌరవ డాక్టరేట్ ను సామజిక సేవ లో పొందారు.
2. ది సి కనెక్ట్స్ వారితో హ్యూమానిటేరియన్ అండ్ సోషల్ వర్కర్ గ
ఔట్స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు సొసైటీ అవార్డును
3. గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారి ద్వారా సౌత్ ఇండియా ఇ లైట్ బ్రాండ్ అవార్డ్స్ 2024 గ "మోస్ట్ ఇంపాక్ట్ఫుల్ సోషల్ ఆక్టివిస్ట్ ఆఫ్ ది ఇయర్ " అవార్డును.
4.హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బి కాకినాడ వారి ద్వారా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రోజునాడు "సేవ భూషణ్ అవార్డు " ను, కాకినాడ జడ్జి మరియు డిఎస్పి గారితో అందుకోవడం జరిగింది.
5. శ్రీ ఛత్రపతి శివాజీ సేవారత్న అవార్డును.
6. ప్రైడ్ ఆఫ్ భారత్ అవార్డు
7. విశ్వరత్న అవార్డును
పొందడం జరిగింది.

**రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...**

మనము ఎంతసంపాదించాము అన్నది ముఖ్యం కాదు, ఎలా బ్రతుకుతున్నాము అనేది ముఖ్యం కాదు. అందం, అంతస్థులు, ఆస్తులు, డబ్బు ముఖ్యం కాదు, ఇవేవి మన వెంబడి రావు.
మనము మరణం తర్వాత కూడా నిలిచి ఉండేది. కేవలం మనము చేసిన మంచి మాత్రమే.
-"ఒక మంచిస్తాయికి ఏడుగుతున్నప్పుడు మనం ఎన్నో అవమానాలు అనవసరముగా భరించాలి. ఆ సమయం లో మనకు కావాల్సింది గుండెధైర్యం తో పాటు మనము సాధించాల అనుకునే లక్ష్యం మాత్రమే కనపడాలి అని చెప్పారు. ఇక ఇ సందర్భంగా నిలగిరి ఎక్స్ ప్రెస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.
మన చివరి శ్వాస వరకు, మనకు జన్మనిచ్చిన అమ్మానాన్నాను, చదువు నేర్పిన గురువులను అదేవిదంగా అవసరానికి ఆడుకున్నావారిని ఎప్పటి మర్వకుండా.
సమాజానికి మనకు వీలైనంత సహాయము చెయ్యండి అని ప్రతిఒక్కరిని కోరడం జరిగింది.

## నెల్లూరు దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట ప్రార్థనలు

**-మొక్కు చెల్లించుకున్న ఎర్రగుంట మహిబూబ్**



**షాద్ నగర్,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తన ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరినందుకు నందిగామ మండలం వీర్లపల్లి ఎర్రగుంట వాసి మహబూబ్ తన వీరాభిమాని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట నెల్లూరు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలవాలని అప్పట్లో నెల్లూరు దర్గాకు మొక్కుకున్నారు. దర్గా ఆశీస్సులతో శంకర్ ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భంగా మహబూబ్ నెల్లూరుకు వెళ్లి దర్గాలో దస్తర్లు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేయడం విశేషం.

## బూత్ కమిటీ అధ్యక్షుడిగా సభావత్ బాలు నాయక్ ఎన్నిక




**ఆమనగల్లు, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్లు మున్సిపాలిటీ మూడోవ వార్డు సాకిబండ, నుచ్చుగుట్ట తాండ 197 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సభావత్ బాలు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన (197) బూత్ కమిటీ సభ్యులకు ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్ శ్రీకాంత్ సింగ్, నాగర్ కర్నూల్ పార్లమెంటు బీజెవైయమ్ కో కన్వీనర్ రవి రాథోడ్ అధ్యక్షతన కల్వకుర్తి అసెంబ్లీలో ఆమనగల్లు మున్సిపాలిటీ ఎర్రబీక్య తాండా హనుమాన్ దేవాలయంలో బూత్ అధ్యక్షుని ఎన్నికను నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ సాకిబండతాండ 197 బిజెపి బూత్ నూతన ప్రెసిడెంట్‌గా సభావత్ బాలు నాయక్, ఉపాధ్యక్షుడిగా నేనావత్ హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా నేనావత్ శివరాం, నారిగార్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు నంగిరియా, పత్య నాయక్, హన్మంతు, నరేందర్ రాథోడ్, శ్రీనివాస్, శివరాం, లాలు, కుమార్, వినోద్, గోపి, పాండు తదితర బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొండ్రిగాని బోడు తండాలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఇరుముడి మహాపడి పూజ

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**



**కద్తాల్,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: స్వామియే శరణమయ్యప్ప.. అయ్యప్ప శరణం.... అంటూ కద్తాల్ మండలం కొండ్రి గాని బోడు తాండ గ్రామపంచాయతీలో ఆదివారం అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పూజను కేరళకు చెందిన చందన్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇరుముడి మహా పూజకు ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కద్తాల మాజీ జెడ్పిటిసి జరుపుల దశరత్ నాయక్ హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తాండలోని భక్తులందరూ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజలో పాల్గొన్నారు. ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది.. అనంతరం శబరిమల బయలుదేరే అయ్యప్ప మాల ధరించిన స్వాములకు గంప వెంకటేష్ గుప్తా జరుపుల దశరథ్ నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ పాండు నాయక్, బిచ్యా నాయక్, భీమ్లా యాట నరసింహ, ఎల్లమల్ల సత్యం అయ్యప్ప భక్తులు తాండ పెద్దలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శక్తి గొప్పతనాన్ని గ్రహించాలి

**-జానంపేట గుండుకేరి హనుమాన్ మరియు శివాలయం దేవాలయాల నిర్మాణానికి సహకరిద్దాం**

**-షాద్ నగర్ పట్టణ యువ నాయకులు "శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్" ఔదార్యం**

**-ఆలయ నిర్మాణానికి రూ. 77,777/- రూపాయల విరాళం**

**షాద్ నగర్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆధ్యాత్మికత అంటే ఏదైనా ప్రత్యేక సాధన కాదనీ ఇది ఒక నిర్దిష్ట మార్గం అనీ అక్కడికి చేరుకోవడానికి, చేయవలసినవి చాలా ఉన్నాయని అందులో ఆధ్యాత్మిక చింతన ఒకటని షాద్ నగర్ పట్టణ యువ నాయకులు శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ వారి భక్తిని చాటుకున్నారు. జానంపేట గ్రామం, గుండుకేరిలో హనుమాన్ మరియు శివాలయం నిర్మిస్తున్న దేవాలయాల పునర్నిర్మాణానికి శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ 77,777/- రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ







పెద్దలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శరీరం, మనస్సు, భావోద్వేగాలు మరియు శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది – అదే ఆధ్యాత్మికత అని అన్నారు. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అనుమానిస్తుందని, మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్థానిక కమిటీ నాయకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శీలం యాదయ్య, గుండు అశోక్, శీలం నర్సిములు, గుండు శివరాములు, కుర్వ మల్లేష్, సాకలి శేఖర్, సాకలి నర్సింహా, గుండు కుమార్, గుండు నవీన్, చెంద్రయ్య, మహేందర్, సాయి మరియు కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

# టాటా రత్న మెమోరియల్ టోర్నమెంట్ ఏర్పాటు అభినందనీయం

-యుద్ధ విద్యలు దేహదారుఢ్యం తోపాటు ఆత్మ రక్షణకు ఎంతగానో దోహదపడతాయి...

-టాటా రత్న మెమోరియల్ టోర్నమెంట్ సౌత్ ఇండియన్ కుంపు కరాటే టైక్వాండో ఛాంపియన్షిప్ ముగింపు వేడుకలు....

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మద్దూరి ఫౌండేషన్ చైర్మన్ మద్దూరి అశోక్ గౌడ్ ....




షాద్ నగర్,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశం గర్వించదగ్గ మహనీయుడు టాటా రత్న అని అటువంటి మహోన్నత వ్యక్తి పేరిట టోర్నమెంట్ను నిర్వహించడం అభినందనీయమని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దూరి ఫౌండేషన్ చైర్మన్ మద్దూరి అశోక్ గౌడ్ అన్నారు ఆదివారం పట్టణంలోని గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సౌత్ ఇండియన్ కరాటే కుంగ్ టైక్వాండో టాటా రత్న మెమోరియల్ టోర్నమెంట్ చాంపియన్షిప్ ముగింపు వేడుకల్లో మద్దూరి అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మద్దూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ యుద్ధ విద్యలు దేహదారుఢ్యంతోపాటు శారీరక మానసిక వికాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆత్మ రక్షణకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు ప్రతి ఒక్కరు యుద్ధ విద్యలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు తల్లిదండ్రులు సైతం చిన్నారులకు ఆత్మరక్షణ విద్య పైన అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు సౌత్ ఇండియన్ కరాటే కుంపు థాయికాండవో పోటీలకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి ఛాంపియన్షిప్ దక్కించుకునేందుకు పోటీపడ్డారని పోటీలో ఎంతోమంది పాల్గొన్న విజయం ఒకరికే దక్కుతుందని ఓడిపోయామని ఆవేదన చెందకుండా గెలిచేందుకు ఓటమిని గెలుపు సోపానాలుగా మార్చుకోవాలని సూచించారు పోటీలో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు అనంతరం నిర్వాహకులు బాలరాజ్ మాదిరాజ్, వద్దే దేవేందర్ లు ముఖ్య అతిథి అశోక్ గౌడ్ ని శాలువా పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, పుర ప్రముఖులు టైక్వాండో ఛాంపియన్షిప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కేంద్ర మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలి.....

-మేడిపల్లి సహకార సంఘం... డైరెక్టర్ మక్క పల్లి స్వరూప శ్రీనివాస్



యాచారం డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబెద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలను మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్క పల్లి స్వరూప శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ ఈ దేశం ల్లో ని కోట్ల మంది దళితులు అణగారిన వర్గాల ప్రజల ప్రతీక ఆరాధ్య దైవమైనట్టి అంబెడ్కర్ పేరు ను ప్రస్తావించడాన్ని గౌరవంగా భావిస్తారని .. కేంద్ర హెూమ్ శాఖ మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేంద్ర మంత్రివర్గం నుండి బర్తర ఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆయన వ్యాఖ్యలు భాజాపా యొక్క అంబేద్కర్ వ్యతిరేక వైఖరిని, మనుధర్మ విధానాన్ని తెలియజేశాయని , ఆ పార్టీ పూర్వ రూపాలైన జన సంఘ్ మరియు ఆరెసెస్స్ రాజ్యాంగాన్ని ఆమోదించే సమయంలో కూడా అంబెడ్కర్ ను వ్యతిరేకించాయని గుర్తు చేశారు. డాక్టర్ బాబ సాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగమే లేకుంటే వారికి కేంద్ర మంత్రి పదవులు ఎక్కడివని తక్షణమే తన వ్యాఖ్యలను పార్లమెంట్ సాక్షిగా ఉపసంహరించుకొని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు. కేవలం రాజకీయాల కోసం మాత్రమే అంబెడ్కర్ పేరు ని వాడుకునే పార్టీలు అంబెడ్కర్ లేకపోతే మీకు మను గడ ఎక్కడ అని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన అనుమానస్పదంగా పార్కు చేసిన గుర్తు తెలియని వాహనం

- పార్కు చేసి కొన్ని నెలలు గడుస్తున్న పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

- పాదచారులకు కాలనీవాసులకు ఇబ్బందిగా మారిన వాహనం

- వాహనాన్ని గుర్తించి యజమానికి సమాచారం అందించాలని కోరిన వార్డు కౌన్సిలర్ చెట్ల పావని నర్సింలు ముదిరాజ్




షాద్ నగర్,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రధాన రహదారి రద్దీగా ఉండే రోడ్డు రోజు వందల సంఖ్యలో వాహనాలు ఈ మార్గం గుండా వస్తూ వెళ్తూ ఉంటాయి. ఈ రహదారి మధ్యలో గుర్తుతెలియని టాటా ఇండికా కారు కొన్ని నెలలుగా పార్కు చేసి ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదు . వాహన యజమాని ఎవరో తెలియదు.. ఈ కారు పనిచేయడం లేదని వదిలేసి వెళ్లారా లేదంటే గుర్తుతెలియని వాహనాన్ని తెచ్చి ఇక్కడ పార్కు చేశారా... అన్న విషయం తెలియడం లేదు ఎందుకుఇన్ని రోజులు గడుస్తున్న ఈ కారు యజమాని ఇప్పటివరకు ఆ వాహనాన్ని తీసుకెళ్లట్లేదు. ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఈ వాహనం చాలా ఇబ్బందిగా మారింది మరియు రాఘవేంద్ర కాలనీ,ఆఫీసర్స్ కాలనీ, భాగ్యనగర్ కాలనీలతో పాటు శ్రీనగర్ కాలనీలోకు వెళ్లే వాహనాలకు పాదచారులకు కూడా ఇబ్బందిగా తయారైంది. అదేవిధంగా ఈ కాలనీలలో స్కూల్ లు కాలేజీలు కూడా అధిక సంఖ్యలో ఉన్నందున పాఠశాలకు చెందిన వాహనాలు సైతం వస్తూపోతూ ఉంటాయి. ఏదైనా అనుమానాస్పద స్థితిలో పార్కు చేసిన వాహనం అయితే జరగరానిది ఏదైనా జరిగితే తర్వాత బాధపడాల్సి వస్తుంది. ఈ రహదారిలో రోజు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని దయచేసి వాహనాన్ని గుర్తించి సమాచారం ఇవ్వండి లేదంటే వాహనాన్ని ఇక్కడి నుంచి తరలించి తీసుకెళ్లవలసిందిగా షాద్ నగర్ ట్రాఫిక్ పోలీసులను కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక వార్డు కౌన్సిలర్ చెట్ల పావని నర్సింహా ను వివరణ కోరగా ఇప్పటివరకు ఎంతోమందికి చెప్పి చూసామని ఎవరి వాహనం అనేది ఇప్పటివరకు తెలియడం లేదని దయచేసి ట్రాఫిక్ పోలీసులు సహకరించి ఈ వాహనాన్ని ఇక్కడి నుంచి తరలించవలసిందిగా కోరుతున్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘనంగా సన్మానం





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 22( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన మస్కు నరసింహ , గులాం అక్బర్ , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయప్రకాష్ లను శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మనించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్ యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్ యాచారం గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మస్క్ అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొననారు.

# ఘనంగా సిపిఎం ఏరియా మహాసభలు




ఆమనగల్లు, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత కమ్యూనిస్టు మార్క్సిస్ట్ ఆమనగల్ ఏరియా మహాసభలు మాస్టర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలను ఉద్దేశిస్తూ, కార్మిక కర్షక విద్యార్థి ఉద్యమాలలో సిపిఎం పార్టీ ముందుకు వెళ్లి సామాజిక రైతు పోరాటాలు ముందుకు నడవాలని చర్చించారు. మహాసభ ఉదయం 10 గంటలకు కళాశాల ముందు సిపిఎం పార్టీ ఎర్రజెండాను ఆమనగల్ ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి కి సిపిఎం జిల్లా కార్యదర్శి కడిగేళ్ల భాస్కర్ పూలమాలవేసి అర్పించారు. ఆమనగల్,తలకొండపల్లి, కడ్తాల్ ఏరియా మహాసభ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ, “దేశ రాజకీయ నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చాక ఒకే దేశం ఒకే ఎన్నిక, రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక చట్టాలు ప్రజలు ఆకలితో సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో విద్య వైద్యం ఇవ్వడం లేదు. అదేవిధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆర్ గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అరా కొర హామీలను అమలు చేస్తోంది,” అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ పాల్గొని మహాసభ విజయవంతం చేశారు. అనంతరం ఆమనగల్ తలకొండపల్లి కర్తాల్ సిపిఎం పార్టీ ఏరియా నూతన కమిటీని వెన్నకట్టారు. ఏరియా కన్వీనర్‌గా పిప్పళ్ళ శివశంకర్, కమిటీ సభ్యులుగా జిల్లెల్ల పెంటయ్య, గుమ్మడి కుర్మయ్య, కొమ్ము చెన్నయ్య, పట్నం నరసింహ, హంసమ్మ, శివగల రమేష్, పోచయ్యలను ఎన్నుకున్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన దేశినేని పండిత్ రావు



వంగూరు, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
- వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా, దేశినేని పండిత్ రావు మాట్లాడుతూ, “30 కోట్ల ప్రజలు నేడు మన దేశంలో 140 కోట్ల ప్రజలున్న దేశానికి మార్గదర్శకంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని, కేంద్ర మంచి పదవి నుండి బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం,” అని అన్నారు. అదేవిధంగా, “బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఒకటేనని, బిఆర్ఎస్ నాయకులు ఈ అంశంపై ఏనాడు ఖండించలేదు,” అని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపుమేరకు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో రేపు అచ్చంపేటలో మధ్యాహ్నం రెండు గంటలకు నిరసన ర్యాలీ నిర్వహిస్తారని, వంగూరు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, వంగూరు మండల నాయకులు జనార్దన్, యాదగిరి రావు, జంగయ్య, గఫూర్, వెంకట్ రెడ్డి, బాలస్వామి, నరేందర్ రెడ్డి, సురేష్, దశరథం, అనంతరాములు, శివ, అన్వర్, రాములు, సత్యం, సైదులు, రామస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జి .వెంకట స్వామికి పదో వర్ధంతి సందర్భంగా ఘన నివాళి....





హైదరాబాద్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేంద్ర మాజీ మంత్రి పేద ప్రజల పెన్నిధి జి.వెంకట స్వామి (కాక) పదవ వర్ధంతి సందర్భంగా ఈరోజు ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి వెంకటస్వామి సేవా సమితి అధ్యక్షులు నర్మల భాస్కర్ ఆధ్వర్యంలో కాక విగ్రహానికి పూలమాల వేసి కాక కుమారులు వెంకటస్వామి కాక మనవడు గడ్డం వంశీ వారిని కలిసి సమస్త తరపున చేస్తున్న కార్యక్రమాలను ఈరోజు నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన పడుకుంటున్నా పేదవారికి సుమారు 111 దుపట్లు పంపిణీ చేయడం జరిగింది. భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాకకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాక ఆశయాలు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజలు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్ట్ అడ్వకేట్ సత్యనారాయణ, కృష్ణ, నర్సింగరావు రాజు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం చిరువ్యాపారుల వినతి



**ఆమనగల్లు, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాలుగు మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి చిరు వ్యాపారులను ఆదుకోవాలని కోరుతూ ఆదివారం ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో చిరువ్యాపారులు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి వినతి అందించారు. గతంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఉన్నతాధికారులకు చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి, ఆదుకోవాలని వినతులు అందించినట్లు ఎంపీ దృష్టికి చిరు వ్యాపారులు తీసుకువెళ్లారు. రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న ఆమనగల్లు పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ లేక చిరు వ్యాపారులు జాతీయ రహదారికి ఇరువైపులా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో అని, ఆందోళన చెందుతున్నామని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ మల్లురవి ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీరాజ్ కమిషనర్లతో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్రం కేశవులు, చిరు వ్యాపారులు తెలిపారు. వినతి అందించిన వారిలో చిరు వ్యాపారుల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, రూపం వెంకటరెడ్డి, ధ్యాసం నరేందర్, భీమనపల్లి సుధాకర్, ఎండి రజాక్, జానీ, తో పాటు పలువురు చిరు వ్యాపారులు ఉన్నారు.


## నల్గొండ లో జరిగే టీఎస్ యుటిఎఫ్ 6వ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి...

**-మంచాల మండల అధ్యక్షుడు ఎమ్ డి. అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్జరాం విజ్ఞప్తి ...**



**మంచాల, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డిసెంబర్ 28,29,30 తేదీలలో జరిగే టీఎస్ యుటిఎఫ్ 6 వ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసింది తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మంచాల మండల అధ్యక్షుడు ఎండి. అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్జరాం ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మహా సభలు నల్గొండ జిల్లా లోని అమరజీవి కామ్రేడ్ మహబూబ్ అలీ ప్రాంగణం కామ్రేడ్ బలరాం వేదిక (లక్ష్మీ గార్డెన్స్ వేదిక) నల్లగొండ లో జరుగు తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని ఉపాధ్యాయులు , విద్యాభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరైన సభను విజయవంతం చేయాలన్నారు. వారి ఉద్యోగాలను క్రమం తప్పకుండా చేయాలి. వారికీ పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డులు జారీ చేశారు. ఉపాద్యాయ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు మండల యాదయ్య, జిల్లా కౌన్సిలర్లు మోతిలాల్, వెంకట్ నర్సయ్య, మరియు శ్యామల, కోశాధికారి ప్రభు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మో హన్ గౌడ్, ఐలయ్య, సుధాకర్ ఉన్నారు.

## ఫాస్ట్ గవర్నర్ లయన్ జి చెన్న కిషన్ రెడ్డికి సన్మానం



**హైదరాబాద్, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాదులోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న 52వ ఇసామి సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షుడు ఫెబ్రిషియో, ఆమనగల్‌కు చెందిన మాజీ జిల్లా గవర్నర్ లయన్ జి చెన్న కిషన్ రెడ్డిని సన్మానించారు. 52వ ఇసామి ఫోరంకు అందిస్తున్న సహాయ సహకారాలకు, అలాగే మల్టిపుల్ జిల్లా 320లో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కోసం విరాళాలను అత్యధికంగా సేకరించినందుకు, అలాగే జిల్లా 320 ఏ అభివృద్ధికి గత 18 సంవత్సరాలుగా తన వంతు కృషి చేస్తున్నందుకు గాను ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రపంచంలోని అత్యధిక అవసరాలు కలిగిన సమాజం మన దేశంలో ఉంది. కాబట్టి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేని వారు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌కు తమ వంతుగా 1000 డాలర్ల విరాళం ఇస్తే, ఆ డబ్బు మొత్తం ఎటువంటి నిర్వహణ ఖర్చులకు వాడకుండా కేవలం సేవ కోసం మాత్రమే వాడుతారు,” అని తెలిపారు. తన వంతుగా గత మూడు సంవత్సరముల నుండి తెలంగాణలోని మొత్తం ఎనిమిది జిల్లాల్లో దేశంలోనే అత్యధికంగా ఈ విరాళాలను సేకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ అధ్యక్షుడు ఫెబ్రిషియో, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఏ పి సింగ్, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ పాటి హిల్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు గ్యాట్, ఏరియా లీడర్ లైన్ ఆర్ సునీల్ కుమార్, ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ లయన్ నరేందర్ రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజిరెడ్డి, జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు, జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతోనే మానసిక ప్రశాంతత





**కడ్తాల్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ధ్యానంతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని, మానసిక ఒత్తిడి దూరమవు తుందని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, పరిమళ పత్రీజీ అన్నారు. ఆదివారం పత్రీజీ ధ్యాన యాగం వేడుకల్లో భాగంగా 2వ రోజు ఉదయం 5 గంటల నుంచి 8 : 30, నిమిషాల వరకు సంగీత ధ్యానం, పత్రీజీ విడియో సందేశం, సంగీత వేణునాథ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. పత్రీజీ ధ్యాన యాగం వేడుకలకు హాజరైన ప్రముఖులకు ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సన్మానించి మెమోంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజుకు ఒక గంట ధ్యానం చేసిన వ్యక్తి ఆరోగ్యంగా వంద సంవత్సరాలు బ్రతకవచ్చునని, బ్రహ్మజ్ఞానం తెలిసిన వాడే బ్రహ్మర్షి అని ఆయన పేర్కొన్నారు. అధ్యాత్మికత, విద్యలేని జీవితం, దు:ఖమయ జీవితమని, ఆధ్యాత్మికత, విద్య తెలిసిన వాడు



జీవితాంతం ఆనందదాయకమని ఆయన ప్రసంగించారు. సినీ ఫైటర్స్ రామలక్ష్మణులు మాట్లాడుతూ భారతదేశం దేవాలయాలతో నిర్మించబడిన దేశమని, భారతదేశాన్ని యోగుల దేశం అని కూడా ఉంటారని ఆయన కొనియాడారు. గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధ్యానం చేసే వారికి ఎటువంటి కష్టాలు, రోగాలు ధరి చేరవన్నారు. యోగా సాధన వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె సూచించారు. అంతకు ముందు కార్యక్రమాల్లో భాగంగా డ్యాన్స్ ప్రోగ్రామ్, నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ గోపాల్ హనుమంతరాజ్ రాంబాబు, దామోదర్, సాంబశివరావు, నిర్మలా దేవి, లక్ష్మి, మాధవి, పిరమిడ్ మాస్టర్స్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆవోపా ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక







**హైదరాబాద్, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆవోపా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కులానికి చెందిన పెళ్లీడున్న యువతకు పరిచయ వేదికను కల్పించే ఉద్దేశంతో ఏడవ పరిచయ వేదిక కార్యక్రమాన్ని డిసెంబరు 25న హైటెక్ సిటీ, హెచ్ఐసిసి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై రాత్రి 7:00 గంటలకు ముగుస్తుంది. ఈ వేదికలో 50 మంది అమ్మాయిలు, 50 మంది అబ్బాయిలు ఒకరినొకరు పరిచయం చేసుకుని, నచ్చిన సంబంధంపై మధ్యస్థ కమిటీ ద్వారా వివాహ ఒప్పందానికి అవకాశం ఉంటుంది. తక్షణ నిర్ణయాలకే కాకుండా, భావి రోజుల్లో సంబంధాలను విశ్లేషించేందుకు మరియు సంప్రదింపులు కొనసాగించేందుకు సౌలభ్యం ఉంటుంది. గత 8 సంవత్సరాలుగా ఆవోపా హైదరాబాద్ లాభాపేక్ష లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోంది. పెళ్లీడులో ఉన్న యువతకు సంబంధం వెతకడం ఎంత కష్టమైన పని అవుతుందో అందరికీ తెలుసు. అలాంటి సందర్భాల్లో ఆవోపా ఆర్యవైశ్య కుటుంబాలకు నమ్మకమైన వేదికను అందిస్తోంది. ఈ ఏడవ పరిచయ వేదికకు ముఖ్య అతిథులుగా వైశ్యుల ఏకైక ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మరియు గెల్లి రమేష్ హాజరవుతున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ వైశ్యులంతా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయనున్నారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆవోపా అధ్యక్షులు రేణుకుంట్ల నమశ్శివాయ, ప్రధాన కార్యదర్శి మడుపల్లి రవి గుప్తా, కోశాధ్యక్షులు మాకం బద్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతి ఆర్యవైశ్య కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యువతకు నూతన జీవితానికి దోహదపడే విధంగా తమ సహకారాన్ని అందించాలని వారు కోరుతున్నారు. ‘సమాజ సేవ మా ధ్యేయం,” అంటూ ఆవోపా హైదరాబాద్ ఈ కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆశిస్తున్నారు.

# రైతు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంబాలపల్లిలో నేడు రైతులతో ముఖాముఖి...

**-ఆర్ఎస్ఎఫ్ చైర్మన్ ఎం.సునీల్‌కుమార్, అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి...**

**హైదరాబాద్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ దినోత్సవం (కిసాన్ దివస్) ను పురస్కరించుకొని సేవా ఫౌండేషన్ (ఆర్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భూ భారతి చట్టం-2024పై రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. భారత 5వ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి రోజైనా డిసెంబరు 23న ప్రతి ఏడాది జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటాం. అందులో భాగంగా ఈ ఏడాది కూడా రైతుల సేవలో, రైతుల కోసమే పని చేస్తున్న రైతు సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తేనున్న భూభారతి చట్టం-2024 నల్గొండ జిల్లా, చందంపేట మండలం, కంబాలపల్లిలో “దేశం కోసం బీఎస్ఎఫ్” “రైతుల కోసం ఆర్ఎస్ఎఫ్” రైతులతో ముఖాముఖి చేపట్టడం జరిగింది. నల్గొండ లోని జిల్లా చందంపేట మండలం, కంబాలపల్లి గ్రామం లో 23 న ఉదయం 7గంటలకు సోమవారం సదస్సులో ఆర్ఎస్ఎఫ్ చైర్మన్ ఎం.సునీల్‌కుమార్, అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడనున్నారు.

**రైతు సేవా ఫౌండేషన్ నేపథ్యం..**
గ్రామాలలో రైతుల కోసం సేవా కేంద్రాల ఏర్పాటు, రైతుల సంక్షేమం కోసం న్యాయ చట్టంపై అవగాహన, సేవకులను అందించడం, మెరుగైన చట్టాలు, విధానాల కోసం కృషి చేయడం, మహిళలు, రైతులు, పురుగు మందులు రైతులకు అందేలా చూడటం, రైతులకు అండగా సాగు ప్రోత్సాహం, ప్రకృతి వ్యవసాయం, ఒప్పంద సాగు రైతులకు ‘సాయం’ అందించడం. , స’మ’తుల అభివృద్ధి సాక్ష్యాల సాధన’కు కృషి వంటి తదిత’ర లక్ష్యాల’తో రైతు సేవా ఫౌండేషన్ పని చేస్తోంది.

# దేశ ప్రజలు రాజ్యాంగని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి

-అంబేద్కర్ పై..చేసినా వ్యాఖ్యలపై కేంద్ర హెూంమంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలి

-రాజ్యంగంపై ప్రజలు హక్కు దారులు ,రాజకీయ నాయకులు కౌలుదారులు


-ఎంపీమల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యంని కాపాడడం కోసం రక్షణ కవచం లాగా ఏర్పడి దేశాన్ని రక్షిచాలి అని పార్లమెంట్ ఎంపీ మల్లురవి అన్నారు. వనపర్తి లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మల్లురవి మాట్లాడుతూ పార్లమెంటులో సమావేశంలో పార్లమెంట్ సభ్యుల ఎదురుగా రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ను అవమానం చేసి మాట్లాడిన బిజెపి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించాలి. భారత పౌరులకు హక్కులు, స్వేచ్ఛ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించారు. వాటిని హరించకుండా భారత దేశ పౌరులు గట్టిగా సమాధానం చెప్పాలని అని అన్నారు. రాజ్యాంగానికి పట్టాదారులు ప్రజలు.రాజకీయ నాయకులు కౌలు దారులు లాంటివారు కొద్దీ రాజులు ఉండిపోయేవారు మాత్రమే అన్ని అన్నారు.ప్రజాస్వామ్యం మీద దాడి చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని అన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని దేశం లో ఉన్న ప్రజలందరూ గమనించారు అన్ని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఇండియా కూటమి నేతలు పార్లమెంటులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాం అన్నారు. ప్రధానమంత్రి మోడీ,అమిత్ షా రాజ్యాంగం,ప్రజాస్వామ్యం పై దాడి చేస్తున్నారు అన్ని అన్నారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంని గద్దె దించే విధంగా భారత పౌరులు కృషి చేయాలి అన్నారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన వ్యాఖ్యలను త్రీవంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పి ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్త కంఠంతో ఖండించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ సుమిత్ర యాదగిరి సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ భువనేశ్వరి శ్యామ్ వినోద్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి మండల నాయకులు గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల సమ్మేళనం కాదు అపూర్వవిద్యార్థుల సమ్మేళనం

డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో రావులచంద్రశేఖర్ రెడ్డి




**వనపర్తి,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాణీ లక్ష్మీదేవమ్మ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ ఉత్సవాలలో ముఖ్య అతిథిపాల్గొన్న రావు మాట్లాడుతూఇదిఅపూర్వ సమామ్మేళనము అని అయన అన్నారు. వేలాదిమందిపూర్వవిద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 50ఎండ్లలో చదువుకున్న విద్యార్థులు ఒకచోట కలుసుకొని ఆత్మీయత, అనురాగలతో గత స్మృతులను నెమరువేసుకుంటూ ఈ ప్రాంగణం కోలాహలంగా ఉంది అని ఇట్టి సమావేశంలో పాల్గొని మిమ్మలని కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నాతో పాటు మాజీ ఎం.ఎల్. ఎలుజయరాములు,డాక్టర్.బాలకిస్తయ్య,చిన్నారెడ్డి,నిరంజన్ రెడ్డిలు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశామని అదేవిధంగా నేటి పాలకులు కూడా అభివృద్ధి చేయాలని కాంక్షించారు. ఇక్కడికి వచ్చిన మీరంతా మంచి మధుర స్మృతులతో తిరిగి వెళ్లాలని అన్నారు న్యాయవాద వృత్తిలో ఉంటూ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేసిన దినాలు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు ఆర్.డి.ఓ లక్ష్మినారాయణ, చీర్ల.శ్రీనివాసులు,గులాం హుస్సేన్,జయంతి,బి.ఎల్. ఎన్ మూర్తిని మరియు కార్యక్రమ నిర్వాహకులుజి.శ్రీనివాసులు, అర్యభవన్.శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్ ఉన్నారు.

# జక్కావారివివాహ వేడుకలలోసిగిరెడ్డి దంపతులు



**వనపర్తి,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** మాజీ మంత్రిసింగిరెడ్డి వాసంతి నిరంజన్ రెడ్డిలు ఆదివారం హైదరాబాద్ లో జె.ఆర్.సి కాన్వెక్షన్ ఫిలిం నగర్ నందు జక్కా రఘునందన్ రెడ్డి కుమారుడు శశాంక్ రెడ్డి వివాహం శరణ్యరెడ్డీతో జరిగిన వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దశదినకర్మ లో పాల్గొన్న రామకృష్ణారెడ్డి,స్వామి



**వనపర్తి,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ తండ్రి పూడూరు వెంకటస్వామి ఆనా రోగ్యంతో మరణించారు వెంకటస్వామి దశదినకర్మ కార్యక్రమం ఆదివారం బ్రహ్మంగారి వీధి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి, వనపర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి పాల్గొని పవన్ కుమార్, బాలరాజుల తండ్రి పూడూరు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం పవన్ కుమార్, బాలరాజ్, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు వారు వెంట శేఖర్, హుస్సేన్, రవి పలువురు పాత్రికేయ మిత్రులు ఉన్నారు.

## వంగూరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వంగూరు, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వంగూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మీటింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం, అదేవిధంగా వెలువలపల్లి గ్రామం మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి భూమి పూజ కార్యక్రమం, బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు ఈ విషయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగూరు మండల కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తికోసం పని చేయలేదుభావితరాల భవిష్యత్తు కోసం విద్యను అగ్రభాగంలో నిలిపాను

-డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




**వనపర్తి,22 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** రాణీ లక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ కాలేజీలో చేరిన చదవకపోయినా ఈ కళాశాలలో అత్యంత అనుబంధం ఉందని అన్నారు. నేను చదువుకొనే రోజులలో మా మామయ్య మాజీ ఎం.ఎల్.ఏ డాక్టర్.బాలకిష్టయ్యాఈ కళాశాల ప్రభుత్వపరంగా చేయడానికి విశేష కృషి చేశారని అన్నారు. వనపర్తి నియోజక వర్గాన్ని విద్యలో అగ్రభాగాన నిలపడానికి చిన్నారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి మరియు నేను పోటీపడి పనిచేశామని అన్నారు. డాక్టర్.బా లకిష్టయ్య మౌలిక వసతులు కల్పించడంలో కృషి చేస్తే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు తాము ముందుకు తీసుకెళ్లామని అన్నారు. నా హయాములో మంజూరు అయిన బి.సి మహిళా కళాశాల మరియు జె.ఎన్.టి.యు కళాశాల నిర్మాణాల కోసం మౌలిక వసతుల కల్పన కోసం చిన్నారెడ్డి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాణీలక్ష్మీదేవమ్మ కళాశాల ఎందరినో ఉన్నత స్థాయిలో నిలిపిందని దానికి కొనసాగింపుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేద్దామనీ కోరారు. ఆహ్వాన కమిటీ నిరంజన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించింది. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల. అశోక్,చిట్యాల. రాము తదితరులు ఉన్నారు.

## నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు అందజేయండి

- ఎంపీ అర్వింద్



**హైదరాబాద్, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** “నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల భూమిని అందజేయాలి,” అని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి ఈ విజ్ఞప్తి చేశారు. రైల్వే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, “మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడింది. అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించింది. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక ఇబ్బంది పడుతున్నారు,” అని అర్వింద్ తెలిపారు. “ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి, పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలి,” అని కోరారు. జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి ఓఎల్ఎస్ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని, జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. “తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు,” అని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## యాదగిరిగుట్టలో జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు






**యాదగిరిగుట్ట, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఈరోజు యాదగిరిగుట్టలో జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవియన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, “రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిస్తూ సంక్షేమ ఫలాలను అందిస్తూ, తెలంగాణ రైతన్న దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించి తెలంగాణ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నారు,” అని వివరించారు. సదస్సులో ఉత్తమ దంపతులకు పుడమిమిత్ర కిసాన్ సేవా అవార్డులు, చరఖా ప్రదర్శన, గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డుకు దిశగా 500 గాంధీ విగ్రహాల ఆవిష్కరణ, పురాతన వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, మల్కం బ్ యోగ ఎద్దుగానుగా ప్రదర్శన, గాంధీ ఫోటో గ్యాలరీ, క్యాలెండర్ 2025 ఆవిష్కరణ, గ్రామ నిర్మాతల ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. “తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ప్రణాళికను అమల్లోకి తీసుకురావడం సంతోషకరంగా ఉంది,” అని కె.వి.ఎన్.రెడ్డి వివరించారు.

## దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా

– సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి, డిసెంబరు 22 (నీలగిరిఎక్స్‌ప్రెస్)

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ముకురాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని సందర్శించి, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా లక్ష రూపాయల చెక్ ను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాను. అలాగే, నియోజకవర్గంలోని పేద ప్రజల అభ్యున్నతికై ఐక్యత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మరింత పెద్ద ఎత్తున కొనసాగిస్తాయి," అని తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "సుంకిరెడ్డి సహకారంతో దేవాలయ అభివృద్ధి ముందుకు సాగుతోంది. చెన్నకేశవస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారి మీద ఉండాలని కోరుకుంటున్నాము," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీస బాలరాజు, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీను, శరత్, కురుమయ్య, సైదులు, వెంకటయ్య, లాలయ్య, నరసింహ మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ దశరథం కు ఆర్థిక సాయం అందచేసిన మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల కేంద్రానికి చెందిన నీలగిరి ఎక్స్ప్రెస్ రిపోర్టర్ సామ దశరథం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ దశరథం ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగతంగా రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిమ్మల తిరుపతిరెడ్డి, మాడుగుల శంకర్, ఎండి రషీద్, పురుషోత్తం చారి, పుట్ట యాదయ్య, అన్నపు రామస్వామి, జంగిల్ కొండల్, జంగిల్ ఆనంద్, రేవెల్లి రాజు, మట్ట నాగార్జున, డేవిడ్, గోరేటి భరత్, గంగపో గు ఆంజనేయులు, ఎండి ఖాదర్, మాడుగుల రమేష్, ఎండి సమీర్, మట్ట మల్లేష్ గౌడ్, జంగిల్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



వెల్దండ, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కటిక ప్రమోద్ కుమార్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 13,000 చెక్కును ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధ్యతునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేశమాల కృష్ణ, రాజశేఖర్, అనిల్ కుమార్, విజయరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివుని గుట్ట దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేత

వెల్దండ, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండలం కేంద్రంలోని అతి పురాతనమైన శివుని గుట్ట దేవాలయ అభివృద్ధి పనుల కోసం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు యన్నం శ్రీనివాస్ రెడ్డి 20 వేల రూపాయల విరాళాన్ని నిర్వాహకులు మసిగుండ్ల వెంకటేష్, శేఖర్, రామస్వామి లకు అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను," అని చెప్పారు.

## వెల్దండలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



వెల్దండ, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల కేంద్రంలో సెమి క్రిస్మస్ చర్చ్ లో ఈరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ సభ్యులు బాలాజీ సింగ్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, రసీదు తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, సెమి క్రిస్మస్ వేడుకలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాజర్ జాషువా, పాస్టర్ సురేష్, గోరేటి కృపానందం, గోరేటి సుధాకర్, ఆలూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి గ్రాండ్ సెమీ క్రిస్మస్ పండుగ

-పాస్టర్ బి.ఆదాం (అప్పారావు)



ఖమ్మం (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

శనివారం రాత్రి జీసస్ క్రైస్ట్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి సెమీ క్రిస్మస్ పండుగ పాస్టర్ బి.ఆదాం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో ఘనంగా జరిగింది. క్రిస్మస్ పండుగ వస్తున్న తరుణంలో ఆయా ప్రాంతాల్లో ఆయా జిల్లాల్లో ప్రపంచంలో సెమి క్రిస్మస్ లు ఏర్పాటుచేసి ప్రజలకు సువార్త అందించడం అనేది బైబిల్ వాక్యానుసారం. ఈ సందర్భంలో సదాశివపురం గ్రామమంతా క్రిస్మస్ పండుగ వాతావరణం కనిపించింది. దాదాపుగా 200 మంది భక్తులు యొక్క సెమీ క్రిస్మస్ పండుగలు పాల్గొన్నారు. ఈ సెమీ క్రిస్మస్ లో దూర ప్రాంతం నుండి వచ్చిన దైవ సేవకులు జె.ఇశ్రాయేలు దేవుని వాక్యాన్ని అందించి ప్రజల హృదయాల్లో ఏసుక్రీస్తుని నింపారు. ఏసుక్రీస్తు ఈ లోకానికి ఎందుకు వచ్చాడు ఈ లోకానికి వచ్చి ఏమి చేశాడు పాపులను రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడనీ మంచి వర్తమానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు, పాస్టర్ బి.ఆదం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గురువా..! జర జాగ్రత్తా..!!

గురు బ్రహ్మ గురు విష్ణు
గురు దేవో మహేశ్వరా
గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురువే నమః
అంటూ నినదించిన సమాజం

నేడు పవిత్ర గురువును కీచకుడు
అగంతుకుడు అసభ్య ప్రవర్తనుడు
సమాజంలో పర్యాయ పంకజుడు
అంటూ నిందలు వేస్తున్న నీచులూ

ఈ ప్రచారాలకు కారకులెవరు...?
అసత్యాల సృష్టికర్తలు ఎవరు...?
అక్షర బ్రహ్మల పాత్ర లేదనగలమా
గురువులే శత్రువులు కాదనగలమా
బడి రహస్యం బయట ప్రచారమేలా
ఈర్ష్యా అసూయలే గురు విధిత్వమా

స్వార్థమెరుగని వృత్తిధర్మం గురువుది
ఎందుకు అన్నందుకేనేమో అపనిందలు
బడుగు పిల్లల క్షేమం కోరినందుకేనేమో
చట్టాలు చుట్టాలుగా దాపరిస్తున్నాయ్

నాటి రోజులు కావేమో నేటిరోజులు..!?
బడిలో జాతివివక్ష పంజా విసురుతుంది
కులవివక్ష కావొచ్చు లింగవివక్ష కావొచ్చు
అజ్ఞాన తిమరంతో సమరం సాగుతుంది

గురువా..! జర జాగ్రత్తా తగవులాడకండీ
నేడు విద్యావ్యవస్థ భ్రష్టుపట్టి నడుస్తుంది
ఉపాధ్యాయలోకం బడికి కులమతాలను
అంధకారంలో మెల్లగా మోసుకెల్లుతుంది

ఇష్టాలను కాదంటావా ఇక కష్టాలపాలే
అందితే కాళ్ళు లేకపోతే చేతుల చందం
పాఠాలకు బదులు కటకటాలలో....!
క్షణక్షణం ఊచలు లెక్కబెడుతావ్....!!
ఆదర్శమార్గం గుణాత్మక విద్య మిథ్యా..!!!

డా"జోగు కృష్ణయ్య రంగారెడ్డి జిల్లా



## బాల్య స్మృతులు ఎంతో గొప్పవి అవి మరువలేనివి





-ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్గడ్ డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి స్పందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్ గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలను పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల 1974లో ఏర్పాటు అయిందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి నుంచి నేటి వరకు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బాల్య స్మృతులు ఎంతో గొప్పవని అవి మరువలేనివి అని అన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్య బోధనకు ఉపయోగపడే ఉపకరణాలు , విద్యార్థులకు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా కూనూరు పాఠశాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లను అందజేస్తానని తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడంతో పాటు వారిని అందులో నిష్ణాతులు చేస్తే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని పేర్కొన్నారు. త్వరలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ తో పాటు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ అదనపు గదుల నిర్మాణం కొరకు మంజూరు ఇస్తానన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలకు మిని బస్సును ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కూనూరు గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన తర్వాత కూనూరుకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశానని, సబ్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ లతోపాటు సిసి రోడ్లను అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నాగమల్ల అశోక్, వాసు, జితిన్, ఆకుల కుమార్, అజేయ్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు, జైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నై ఎగ్మోర్ రైలులో మంటలు..



**-హైదరాబాద్ డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గద్వాల రైల్వేస్టేషన్‌లో చెన్నై ఎగ్మోర్ రైలును అధికారులు నిలిపివేశారు. అకస్మాత్తుగా రైలు ఎక్స్‌ప్రెస్ బోగీలో నుంచి దట్టంగా పొగలు వ్యాపించాయి. దాంతో అధికారులు వెంటనే రైలును ఆపి.. ప్రయాణికులను దింపివేశారు. కాచిగూడ నుంచి చెన్నైకి బయలుదేరిన రైలులో మంటలు చెలరేగాయి. ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎనిమిదో నెంబర్ ఏసీ బోగిలో పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక కేకలు వేశారు.

# హెూం పాయే..!

**శిండే శివసేనకు నిరాశ**
**-ఆశించిన పోర్ట్‌ఫోలియో దక్కని వైనం**
**- 'మహా' సీఎం ఫడ్నవీస్ వద్దే ఆ శాఖ**




**ముంబయిడిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహారాష్ట్రలో అధికార కూటమి మహాయుతిలో భాగస్వామిగా ఉన్న శిండే శివసేనకు నిరాశే ఎదురైంది . కీలకమైన హెూం శాఖ కోసం ఎంతో గట్టిగా పట్టుబట్టిన ఆ పార్టీ చీఫ్ ఏక్‌నాథ్ శిండేకు అది దక్కలేదు. సీఎం ఎంపిక నుంచి అసంతృప్తిగా ఉన్న ఆయనకు కోరుకున్న శాఖ కూడా దక్కకపోవటంతో ఆ పార్టీ వర్గాలు నిరాశను వ్యక్తం చేస్తున్నాయి. శిండే కోరిన హెూం పోర్ట్‌ఫోలియోతో పాటు విద్యుత్, న్యాయ శాఖలను రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తన వద్దే ఉంచుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ శిండేకు పట్టణాభివృద్ధి, హౌజింగ్ అండ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ శాఖలను సీఎం కేటాయించారు. మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు వారాలకు పైగా గడిచింది. అయితే, శనివారం రాత్రి మంత్రులకు శాఖల కేటాయింపులు జరిగాయి. మరొక డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్.. కీలకమైన ఆర్థిక, ప్లానింగ్ పోర్ట్‌ఫోలియోలను తిరిగి పొందారు. సీఎం ఎంపిక విషయంలోనూ ఏక్‌నాథ్ షిండే అంసతృప్తిగానే ఉన్నారు. కీలకమైన హెూం శాఖ దక్కుతుందనుకున్నప్పటికీ.. అది ఆయనకు రాలేదు. ఇటీవలే శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్.. ఫడ్నవీస్‌ను కలిశారు. ఆయన తిరిగి బీజేపీ దగ్గరవుతున్నారన్న వార్తలూ వెలువడ్డాయి. దీంతో కూటమిలో తనకు తగిన గౌరవం దక్కటంలేదని శిండే అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తున్నది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలుగా ఫడ్నవీస్, ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లు ఈనెల 5న ప్రమాణస్వీకారం చేయగా.. 15న మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం విదితమే.

# సంభాల్‌లో బయటపడిన 150 ఏళ్ల నాటి మెట్ల బావి..

**హైదరాబాద్ డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని చందౌసి ప్రాంతంలో ఒక మెట్ల బావిని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) బృందం గుర్తించింది. సంభాల్ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా ఆదివారం ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో150 ఏళ్ల నాటి 'బావోలి'ని కనుగొన్నట్లు చెప్పారు. ఈ మెట్ల బావి చుట్టూ నాలుగు గదులతో కూడిన పాలరాతి నిర్మాణాలు, కొన్ని అంతస్తులు ఉన్నాయని వివరించారు. 'ఈ అహ్-బావోలి తలాబ్‌ను బిలారి రాజు తాత కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్నది. రెండు, మూడు అంతస్తులు పాలరాతితో, పై అంతస్తులు ఇటుకలతో నిర్మించారు. తవ్వకం చుట్టూ నాలుగు గదులు ఉన్నాయి' అని మీడియాతో అన్నారు. కాగా, శనివారం స్థానికంగా సమావేశం నిర్వహించిన తర్వాత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అక్కడ తవ్వకాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. మెట్ల బావిని గుర్తించిన నిర్మాణం పూర్తిగా మట్టితో కప్పి ఉందని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 210 చదరపు మీటర్లు మాత్రమే బయట పడిందని తెలిపారు. మిగిలిన ప్రాంతం ఆక్రమణలో ఉందన్నారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# బౌన్సర్లను పోలీసులు నియంత్రించాలి

**-సామాజిక కార్యకర్త నరేష్ దండు**



**హైదరాబాద్, డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సామాజిక సమస్యలపై సూటిగా తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, ప్రజల హక్కుల రక్షణ కోసం పని చేసే నరేష్ దండు ఇప్పుడు మరో సున్నితమైన సమస్యపై తన గళాన్ని వినిపించారు. బౌన్సర్ల నియంత్రణకు సంబంధించి పోలీసుల చర్యలు తప్పనిసరి కావాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి.

**బౌన్సర్ల ఆగడాలు:** సామాన్యులపై ప్రభావం

అల్లు అర్జున్ సినిమాకు సంబంధించి జరిగిన తొక్కిసలాట ఘటనలో మహిళ మృతి విషయంలో బౌన్సర్ల అత్యుత్సాహం ఒక ముఖ్య కారణంగా కనిపిస్తుందని నరేష్ పేర్కొన్నారు. బౌన్సర్లు తమ విధులు నిర్వర్తించడంలో గద్దు మించుతున్నారని, ఇది పోలీసులకే సమస్యగా మారుతున్నదని నరేష్ ఆందోళన వ్యక్తం చేశారు. "పోలీసులకే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటో ఊహించండి," అంటూ ఆయన పేర్కొనడం అందరినీ ఆలోచనలో పడేస్తోంది.

నియంత్రణ చర్యలపై నరేష్ సూచనలు

సామాన్య ప్రజల భద్రతను కాపాడేందుకు బౌన్సర్ల నియంత్రణపై కొన్ని కీలక మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరాన్ని నరేష్ ప్రస్తావించారు.

**చరిత్ర పరిశీలన:** బౌన్సర్ల నియామకానికి ముందు వారి గత చరిత్రను పూర్తిగా పరిశీలించే విధానం తీసుకురావాలి.

ఏజెన్సీలకు కఠిన నిబంధనలు: బౌన్సర్లు నియమించే ఏజెన్సీలను కఠిన నియమాల కిందకి తీసుకురావాలి.

**సమాజానికి భద్రత:** బౌన్సర్ల హద్దు మీరే చర్యలు సామాన్యుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టేలా ఉండకూడదు.

బౌన్సర్ల నియంత్రణ ఎందుకు అవసరం?

బౌన్సర్లు రక్షణ కోసం పని చేయాల్సిన బాధ్యతను తాత్కాలిక శక్తి ప్రదర్శనగా మార్చేస్తున్న పరిస్థితి ఎన్నో సమస్యలకు కారణమవుతోంది. పోలీసు అధికారులపై కూడా ఆధిపత్యం చూపించే స్థాయికి బౌన్సర్ల వ్యవహారశైలి పెరుగుతోందని నరేష్ దండు హెచ్చరిస్తున్నారు. "ఇది చట్టం మరియు న్యాయం పరిరక్షణకు ప్రమాదకరమైన పరిణామం," అని ఆయన అభిప్రాయపడ్డారు.

సామాజిక కార్యకర్తగా నరేష్ దండు పాత్ర

సామాజిక సమస్యలపై ప్రజలను చైతన్యవంతులను చేయడంలో నరేష్ దండు ముందు వరుసలో ఉన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బౌన్సర్ల నియంత్రణపై ప్రభుత్వాన్ని మరియు సామాజిక సంస్థలను దృష్టి సారించేందుకు ప్రేరేపిస్తున్నాయి. "సమాజంలో శాంతి, భద్రతల కోసం సమిష్టిగా పని చేయడం ప్రతి పౌరుని బాధ్యత. బౌన్సర్లు కూడా అదే బాధ్యతతో ఉండాలి," అని ఆయన గట్టిగా చెబుతున్నారు.

నరేష్ దండు చేపట్టిన ఈ కొత్త పోరాటం సామాన్యుల హక్కులకు గొప్ప రక్షణగా నిలవడం ఖాయం. ఇప్పుడు చూడాల్సినది ఏమిటంటే, ప్రభుత్వం, పోలీసులు, మరియు బౌన్సర్ ఏజెన్సీలు కలిసి ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తాయో!

# పౌరుల భద్రత, రక్షణే మాకు ముఖ్యం

**- పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదు**
**- చట్ట ప్రకారమే అల్లు అర్జున్, మోహన్‌బాబుపై చర్యలు : రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్**
**- సంధ్య థియేటర్ ఘటనపై స్పందన**
**- కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రం ప్రారంభం**



**కరీంనగర్ డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పౌరుల భద్రత, రక్షణ తమకు ముఖ్యమని, పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదని, సినీ హీరో అయినా క్షేత్రస్థాయిలో పరిస్థి తులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో నిర్మించిన భరోసా కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్ ఘటనపై డీజీపీ స్పందించారు. సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లాలంటే పౌరులు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సినీ ప్రమోషన్ కంటే పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని, అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదని.. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగటం సమాజానికి ఏమాత్రం మంచిది కాదని తెలిపారు. జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీ నటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని, ఈ విషయంలో చట్టపకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. అందువల్లనే ప్రతి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 20 ఎస్పీ కార్యాలయాలు, మరో తొమ్మిది కమిషనరేట్లు ఉన్నాయని, ఇప్పటివరకు 27 భరోసా కేంద్రాలను ప్రారంభించినట్టు చెప్పారు. కరీంనగర్‌లో భరోసా కేంద్రాన్ని నిర్మించేందుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులను వెచ్చించి దాదాపు 6,800 చదరపు అడుగుల భవనాన్ని నిర్మించిందని వివరించారు. ఐజీ రమా రాజేశ్వరితో కలిసి భవనాన్ని ప్రారంభించిన డీజీపీ భరోసా కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నక్సలిజం లేదని తాము భావించడం లేదని, ఇక్కడివారు పొరుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు.

# ఢిల్లీ శకటానికి నో ఛాన్స్

**ఆమోదించని నిపుణుల కమిటీ**

**న్యూఢిల్లీ: డిసెంబరు 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



రిపబ్లిక్ డే-2025 వేడుకల్లో ప్రదర్శించటం కోసం ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదించిన శకటాన్ని నిపుణుల కమిటీ ఆమోదించలేదు. దీంతో ఈ సారి రిపబ్లిక్ వేడుకల్లో ఢిల్లీ శకటం కనబడే అవకాశాలు లేవు. ఇక మిజోరాం, సిక్కింలు ఈ సారి వేడుకల్లో పాల్గొనలేమని చెప్పాయి. వచ్చే ఏడాది జనవరి 26న జరగనున్న గణతంత్ర వేడుకలకు రోస్టర్‌లో మొదట ఎంపిక చేసిన 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల నిపుణుల కమిటీ సమావేశానికి లక్షద్వీప్‌తో పాటు అండమాన్ నికోబార్ దీవుల అధికారులు రాలేదని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. 'నిపుణుల కమిటీ థీమ్, కాన్సెప్ట్, డిజైన్‌లు, విజువల్ ఎలిమెంట్స్‌లోని పలు అంశాలను పరిశీలిస్తుంది. రోస్టర్‌లోని 15 రాష్ట్రాలు, యూటీలలో, నిపుణుల కమిటీ ఢిల్లీ శకటం ప్రతిపాదనను ఆమోదించలేదు" అని వివరించాయి. అయితే, ఢిల్లీ ప్రభుత్వ ప్రతిపాదన వివరాలు, అది ఆమోదింపబడకపోవటానికి గల కారణాలు మాత్రం వెంటనే తెలియరాలేదు. కాగా, గత రెండు దశాబ్దాల్లో ఢిల్లీ ఏడు సార్లు తన శకటాన్ని ప్రదర్శించిందని సదరు వర్గాలు చెప్తున్నాయి. అయితే, శకటం ఎంపికలో వివక్ష చూపుతున్నారనే వాదనలూ ఇప్పటికే ఉన్నాయి. రిపబ్లిక్‌డే-2024 వేడుకలకు ముందు ఢిల్లీ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు ఇవే ఆరోపణలు చేశాయి. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై వివక్ష కొనసాగుతున్నదనీ, గుజరాత్, యూపీ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు మాత్రం వరుసగా ఎంపికవుతున్నాయనే వాదనలూ ఉన్నాయి. అయితే, గత రెండు దశాబ్దాల్లో ఈ రెండు రాష్ట్రాల కంటే అనేక రాష్ట్రాలు చాలాసార్లు ఎంపికయ్యాయనీ, ఇందులో జమ్మూకాశ్మీర్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, అసోం వంటి రాష్ట్రాలున్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి.